విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 24, నవంబర్ 2024

బట్ట సంచులు వాడాలి ..

విశాలాంధ్ర-అనంతపురం : నగరంలో ప్లాస్టిక్ కవర్లు వాడకుండా పర్యావరణ హిత బట్ట సంచులు వాడాలి అన్న ఒక సంకల్పంతో డిస్కవర్ అనంతపురం అనిల్ కుమార్ లక్ష్యంతో మహా యజ్ఞాన్ని గ్రీన్ ఆర్మీ ముందుకు తీసుకువెళ్తాం దన్నారు. శనివారం నగరంలోని పాత ఊరు మార్కెట్ నీలిమ నీలిమా సర్కిల్‌లో అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చిరంజీవి బట్ట సంచులను విడుదల చేశారు. ఈ సందర్భంగా నిల్ కుమార్ మాట్లాడుతూ... ఒకటవ రోడ్డులోని ప్రజలకు 3000 బట్ట సంచులు అందజేశామన్నారు. గ్రీన్ ఆర్మీ సభ్యులు ప్లాస్టిక్ కవర్లో కూరగాయలు తీసుకు వెళ్తున్న ప్రజల నుండి ఆ కవర్లు తీసుకొని వారికి ఉచితంగా బట్ట సంచులు ఇచ్చి అవగాహన కల్పించామన్నారు. రానున్న వంద రోజుల్లో లక్ష బట్ట సంచులు పంపణీ చేస్తామని తెలిపారు.

ఘనంగా సత్యసాయి 99వ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-ఉరవకొండ: భగవాన్ పుట్టపర్తి శ్రీ సత్యసాయిబాబా వారి 99వ జన్మదినోత్సవ వేడుకలు ఉరవకొండ పట్టణంలో స్వామి అవతారాన్ని ప్రకటిం చిన క్షేత్రంలో శనివారం ఘనంగా నిర్వ హించారు. ఉదయం స్వామివారికి అభిషేకం అర్చనలు నిర్వహించారు. సాయంత్రం స్వామి గురుచరణ భజన మందిరంలో కార్యక్రమం ప్రారంభమైంది. స్వామి జన్మ దినోత్సవ సందర్భంగా పట్టణంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు ఇటీవల నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు, ప్రశంస పత్రాలు అందజేశారు.

వ్యాసరచన పోటీల్లో విజేతల వివరాలు... ఉన్నత పాఠశాల విద్యార్థులకు భగవంతుడొక్కడే నా నిజమైన స్నేహితుడు అనే అంశంపై నిర్వహించిన పోటీల్లో తెలుగులో ఆర్.లిఖిత ప్రథమ, బృంద ద్వితీయ, ఆర్ హేమలత తృతీయ స్థానంలో నిలిచారు. ఆదే అంశంపై ఆంగ్లంలో నిర్వహించిన పోటీల్లో ఎస్ దీవిక ప్రథమ, ఏ భువనేశ్వరి ద్వితీయ, సి.నాగామృత తృతీయ స్థానాల్లో నిలిచారు. శివునికి కళాశాల లెవెల్‌లో ఇచ్చుట క్షమించుట అను లక్షణములు అసలైన మానవత్వమునకు ప్రతీకలు అనే అంశంపై నిర్వహించిన పోటీల్లో అంబేద్కర్ బాలికల గురుకుల కళాశాల విద్యార్థిని ఎం.సలోని జిల్లా స్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించింది. ఇక మండల స్థాయిలో కే.సాయి శ్రీ ప్రథమ, హెచ్ కీర్తి ద్వితీయ, విఅశ తృతీయ స్థానంలోనూ నిలిచారు. ఆంగ్ల భాషలో నిర్వహించిన పోటీల్లో కేనందిని ప్రథమ ఆర్ భార్గవి ద్వితీయ, జి.శిరీష తృతీయ స్థానాలను సాధించారు. డిగ్రీ స్థాయిలో నాకు ప్రాణప్రదమైన వస్తువులు లేక విషయములు అనే అంశంపై తెలుగులో నిర్వహించిన పోటీల్లో పిమహేశ్వరి ప్రథమ, శ్రీ సాయి కిరణ్ ద్వితీయ, ఎస్.వర్షిన్ తృతీయ స్థానా ల్లోనూ, అదే అంశంపై ఆంగ్లంలో శ్రీ భూమిక ప్రథమ వి.కవిత ద్వితీయ ఎన్.షాహిదా తృతీయ స్థానాల్లో నిలిచారు.

రైతాంగ, కార్మిక వ్యతిరేఖ విధానాలపై 26న మహాధర్నా

విశాలాంధ్ర-యాడికి: రైతాంగ, కార్మిక వ్యతిరేక విధానాలపై 26న కలెక్టరేట్ ఎదుట మహా ధర్నా నిర్వహిస్తున్నామని, దీనికి అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి.చిన్నప్పయాదవ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు టీ.రంగయ్య పిలుపునిచ్చారు. శనివారం ఏపి, రైతు, కార్మిక, ప్రజాసంఘాల తాడిపత్రి తాలుకా సమన్వయ సమితి ఆధ్వర్యంలో యాడికి మండల కేంద్రంలో సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ నివాసం లో శనివారం ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశానికి వ్యకాసం జిల్లా అధ్యక్షులు టీ.రంగయ్య అధ్యక్షతన వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా రైతు సంఘం అధ్యక్షులు, డి.చిన్నప్ప యాదవ్ సిపిఐ సీనియర్ నాయకులు, వైసూర్యనారాయణరెడ్డి, నీలూరు లక్ష్మయ్య జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు వెంకట రాముడు యాదవ్ ముస్లీం మైనారిటీ నాయకులు సీపీఐ జిల్లా సమితి సభ్యులు జూటూరు మహమ్మద్ రఫీ హాజరయ్యారు. ఈ సందర్భంగా డి.చిన్నప్ప యాదవ్, రంగయ్య మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టేది రైతులు సర్వ సంపదలు సృష్టించేది కార్మికులు.. అయితే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి రైతు కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నదన్నారు. ముఖ్యంగా వ్యవసాయాన్ని సర్వనాశనం చేయడానికి మూడు నల్ల వ్యవసాయ చట్టాలు తెచ్చిన వెంటనే రైతన్న ఉద్యమం మిలిటెంట్ ఉద్యమ ఒత్తిడికి తలొగ్గి ప్రధాని నరేంద్ర మోడీ ఆ చట్టాలను ఉపసంహరించుకుని రైతులు లేవ నెత్తిన ముఖ్యమైన డిమాండ్లను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చి తుంగలోకి తొక్కారన్నారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం గత 10 సంవత్సరాలుగా కార్పొరేట్లకు 19.28 లక్షల కోట్ల రుణాలు మాఫీ చేసి పన్నుల రాయితీతో ప్రోత్సహకాల పేరుతో ప్రజాధనాన్ని కార్పొరేట్ రంగానికి దోచిపెట్టిందన్నారు. వ్యవసాయం సాగుచేసి అప్పుల వల్ల ఆత్మహత్య చేసుకున్న రైతాంగానికి కనీసం మద్దతు, చట్టం గానీ సంపూర్ణ రుణవిముక్తి చేయడం గురించి ఆలోచించడం లేదన్నారు. కార్మిక హక్కుల కోసం స్వతంత్రానికి ముందు నుంచి పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్‌లుగా మార్చి కార్మికుల హక్కులను కాలరాసిందన్నారు. నెలకు రూ.26 వేల కనీస వేతనం కూడా ఇవ్వడం లేదన్నారు. తక్షణమే రైతుల పండించిన అన్ని పంటలకు కనీస మద్దతు ధర 2o 50 ప్రకారం చట్టం చేయాలి ,విద్యుత్ సవరణ బిల్లు 2022 రద్దు చేసి వ్యవసాయ మోటార్లకు గృహాల వినియోగానికి ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్లు బిగింపును నిలుపుదల చేయాలని, అన్ని రకాల రుణాలు మాఫీ చేసి రైతు రుణ ఉపశమన చట్టం చేయాలి, అనంతపురం జిల్లాకు సరిపడు నికర జలాలను కేటాయించి శాశ్వత కరువు నివారణ చర్యలు చేపట్టాలన్నారున రౌండ్ టేబుల్ సమావేశంలో యాడికి సీపీఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ, తాడిపత్రి తాలూకా రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్ష కార్య దర్శులు ఓబిరెడ్డి, ఆదినారాయణ, రైతు సంఘం నాయకులు శ్రీరాములు, సిపిఎం మండల కార్యదర్శి బషీర్ అహ్మద్ నారాయణ స్వామి, ఏఐఎస్ఎఫ్ తాడిపత్రి నియోజక వర్గ కార్యదర్శి నరసింహా, రాకేశ్, సిపిఐ నాయకులు వడ్డేరాముడు, కుళ్ళాయిరెడ్డి, పోలారంగస్వామి, గరిడి శివన్న, అల్లాబకాష్ శేషగోపాల్, వెంకటస్వామి అంజినేయిలు పాల్గొన్నారు.

26న ధర్నాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కూడేరు: ఈనెల 26న రైతాంగ సమస్యలపై అనంతపురం లోని కలెక్టరేట్ ముందు జరుకు ధర్నాను విజయ వంతం చేయాలని శని వారం సీపీఐ నాయకులు మండల కేంద్రంలో కరపత్రాలు విడుదల చేసి పంపిణీ చేశారు. ఈ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కృష్ణమూరి, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు కరీము, రైతు సంఘం మండల నాయకులు నారాయణరెడ్డి పాల్గొన్నారు.

మరుగుదొడ్ల వినియోగంతో ఆరోగ్యం

విశాలాంధ్ర-ఆత్మకూరు: మరుగుదొడ్లను వినియోగించండి ఆరోగ్యంగా ఉండండి అని డీపీఓ నాగరాజ నాయుడు అన్నారు. శనివారం ఆత్మకూరులో ప్రపంచ టాయిలెట్ దినోత్సవం ప్రచార కార్యక్రమంలో ఇంటింటికి మరుగుదొడ్డి కట్టుకోవడం, వాటి వాడకం వినియోగం, గురించి ప్రజలకు వివరించారు. వ్యక్తిగత మరుగుదొడ్ల లేని వారి గురించి సర్వే జరుగుతుందని కావున మరుదులు లేని వారు దరఖాస్తు సమర్పిస్తే అర్హులైన వారికి వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేస్తామని తెలిపారు. సర్పంచ్ ఎంపీడీవో జీ.లక్ష్మీనరసింహ, తాసిల్దార్ లక్ష్మీనాయక్, ఆర్డబ్ల్యూఎస్ ఏయి శివకుమార్, ఈఓఆర్డి కామాక్షి, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

వ్యాలీ గ్రీన్ గార్మెంట్ పరిశ్రమను సందర్శించిన విద్యార్థులు

విశాలాంధ్ర-పామిడి: వ్యాలీ గ్రీన్ గార్మెంట్ పరిశ్రమలో మహిళల అభివృద్ధికి చేయూతనందించే విధంగా ఉపాధి కల్పించడం చాలా ఆనందకరంగా ఉందని ఏపీ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. పామిడి మండలం గజరాంపల్లి గ్రామం లోని వ్యాలీ గ్రీన్ గార్మెంట్ పరిశ్రమను శనివారం గార్లదిన్నె ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు సందర్శించారు. పరిశ్రమలో ఉన్న మిషన్లు, మిషనరీలు, ఐరన్ సెక్షన్ , క్వాలిటీ సెక్షన్ భోజనం చేయడానికి క్యాంటీన్ ఇలా ఫ్యాక్టరీలో వర్క్ అన్నీ క్షుణ్ణంగా పరిశీలించారు. స్థానికంగా నియోజకవర్గ జిల్లా ప్రజల కోసం ఇక్కడ ఉద్యోగ అవకాశాలు కల్పించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఫ్యాక్టరీ నిర్మించినందుకు పెరుమాళ్ళ జీవానంద రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సాకే సతీష్, ఉపాధ్యాయులు ఒకేషనల్ నరసింహామూర్తి, టీచర్స్ అరుంధతి, జ్యోతి 10వ తరగతి విద్యార్థులు, ఇంటర్మీడియట్ స్టూడెంట్స్, ప్రొడక్షన్ మేనేజర్ అశోక్, అకౌంటెట్ పవన్, క్వాలిటీ ఇన్చార్జి నారాయణ పాల్గొన్నారు.

డీలర్ అసోసియేషన్ చైర్మన్‌గా పూజారి రాజు

విశాలాంధ్ర-కూడేరు : స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో శని వారం డీలర్ల సమీక్ష సమావేశం నిర్వహిం చారు. సమస్యల పరిష్కారానికై 31 మంది సభ్యులతో కూడిన నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకున్నారు. అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సెక్రెటరీగా ముగ్గురు సభ్యులతో కూడిన అసోసియేషన్ ఏర్పాటు అయింది. అసోసియేషన్ చైర్మన్‌గా ఏంఏం హల్లికి చెందిన (ప్రస్తుత డీలర్) టీడీపీ నాయకుడు బోయ పూజారి రాజును వైస్ చైర్మన్, డీలర్ చంద్రన్నను. గుజ్జుల నాగభూషణను సెక్రటరీగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాజేష్, ప్రసాద్, రామలింగ, ఎర్రిస్వామి, సి.ఆంజనేయులు, స్వామి పాల్గొన్నారు.

పుట్టపర్తి సత్యసాయి బాబా సేవలు మరువలేము

విశాలాంధ్ర-తాడిపత్రి: పుట్టపర్తి సాయిబాబా ప్రజలకు చేసిన సేవలు మరవలేమని మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారము మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి స్వగృహం నందు పుట్టపర్తి సత్యసాయి బాబా 99వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదటగా సత్యసాయి బాబా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జేసీ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ అనంతపురం జిల్లా ప్రజల దాహార్తి తీర్చిన నిజమైన దేవుడు సత్యసాయి బాబా అని అన్నారు. అంతేకాకుండా పుట్టపర్తిలో ఎంతో అత్యధికమైన హాస్పిటల్ నిర్మించి పేద ప్రజలకు ఉచితంగా ఆరోగ్య సేవలు అందించిన గొప్ప దేవుడు సత్యసాయి బాబును అని కొని యాడారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఎస్వీ రవీంద్రారెడ్డి, హరినాథ్‌రెడ్డి వైస్ చైర్మన్ అబ్దుల్ రహీం, తెలుగు దేశం నాయకులు కొడవండ్లపల్లి వలి పాల్గొన్నారు.

రూ.5 లక్షలతో పేదలకు గృహ నిర్మాణాలు చేపట్టాలి

రాయదుర్గం తాలూకా సీపీఐ కార్యదర్శి నాగార్జున

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలో ఇల్లు లేని నిరుపేదలకు పట్టాలు మంజూరు చేసి రూ.5లక్షలతో నిర్మాణం చెప్పటాలనీ శనివారం మండలంలోని బోలన గుడ్డం గ్రామ సచివాలయం ఏదుట ఆందోళన చేపట్టి సచివాలయ సిబ్బందికి అర్జీలు అందజేశారు. ఈ సందర్భంగా రాయదుర్గం తాలూకా సీపీఐ కార్యదర్శి నాగార్జున మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం హయాంలో పేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సెంట్లు, పట్టణాల్లో ఒక సెంటు చొప్పున ఇళ్ల స్థలాలు పట్టాలు ఇచ్చినా అందులో చాలామంది పేదలకు ఇప్పటివరకు ఇళ్ల స్థలాలు చూపలేదన్నారు. ఆ సెంటు స్థలం పేదల నివాసానికి ఏమాత్రం సరిపోదని సీపీఐ, వ్యకాసం బికేఎంయులు ప్రభుత్వానికి చెప్పినప్పటికీ ఖాతరు చేయకుండా మొండిగా ముందుకెళ్ళిందన్నారు. కాకి లెక్కలతో 32 లక్షల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చినప్పటికీ పేదలు ఆ స్థలాల పట్ల సుముఖత చూపలేదు. పైగా ఇంటి నిర్మాణానికి ఇచ్చే ఆర్థిక సహాయం కూడా కేవలం 1,80,000 మాత్రమే ప్రకటించగా పునాదులు కూడా పూర్తి చేయలేని స్థితిలో ఇళ్లస్థలాలు పట్టాలు నిరుపయోగకంగా మారాయన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఎన్నికలకు ముందు పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు ఇస్తామని ఇచ్చిన ఎన్నికల హామీ తక్షణమే అమలు చేయాలన్నారు. ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షల చొప్పున ఇవ్వాలని కోరారు. బోలనగుడ్డం గ్రామంలో సొంత ఇల్లు లేక దాదాపు 15 సంవత్సరాల నుంచి అద్దె ఇళ్లలో బతుకుతున్న వారు ఎంతో మంది ఉన్నారన్నారు. కార్యక్రమంలో సీపీఐ బొమ్మనహల్ మండలం పార్టీ ఇంచార్జ్ కోట్రెష్, ఏపీ రైతు సంఘం తాలూకా అధ్యక్ష కార్యదర్శులు నరసింహులు, తిప్పేస్వామి, దుగ్గన, మండలం నాయకులు గుదాస్, అర్జున్, బసిరెడ్డి, సుధాకర్, శ్రీనివాసులు, రామాంజి, మహిళలు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

విశాలాంధ్ర- ఉరవకొండ: సీఎం చంద్రబాబు నాయుడు పేద ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం పట్టణంలోని పేద ప్రజలకు 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు 3 సెంట్ల స్థలం ఇవ్వాలని ఉరవకొండ నియోజకవర్గ సిపిఐ పార్టీ కార్యదర్శి మల్లికార్జున, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెన్నారాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం విడపనకల్లు మండల కేంద్రం సచివాలయం వద్ద లబ్ధిదారులతో కలిసి ఆందోళన నిర్వహించి సచివాలయ కార్యదర్శికి వినతిపత్రాన్ని అందజేశారు. జగన్ ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి ఇచ్చే ఆర్థిక సహాయం ఏ మాత్రం సరిపోక ఇచ్చిన పట్టాలలో స్థలం ఎక్కడుందో తెలియని కారణంగా, లబ్ధిదారులు ఇబ్బందులకు గురయ్యారని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సిమెంటు, ఇసుక, ఇటుక, ఇనుము, కంకర సామాగ్రి ధరలు పెరిగిన రీత్యా రూ.5 లక్షలకు పెంచి గృహ నిర్మాణానికి మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. వ్యకాసం నాయకురాలు వన్నూరమ్మ లబ్ధిదారులు పాల్గొన్నారు.

రైతు సంఘాన్ని బలోపేతం చేయండి

విశాలాంధ్ర-నార్పల: రైతు సంఘాన్ని గ్రామ స్థాయిలో బలోపేతం చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి.చిన్నయాదవ్ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని బి.పప్పూరు, హెచ్ .సోదనపల్లి,తుంపెర గ్రామాలలో రైతు సంఘం గ్రామకమిటీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డీ.చిన్నప్పయాదవ్ మాట్లాడుతూ, జిల్లావ్యాప్తంగా గ్రామస్థాయి నుంచి రైతు సంఘం బలోపేతం కోసం గ్రామాల్లో రైతులతో కలిసి గ్రామ కమిటీలు ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో ఉన్న రైతు పరిస్థితులను రైతులతో అడిగి తెలుసుకున్నారు. ఏపీ రైతు సంఘం అనంతపురం జిల్లా సమితిలో సభ్యత్వం తీసుకొని రైతు పోరాటాలలో పాల్గొనాలని రైతు సోదరులకు పిలుపునిచ్చారు. ఈరోజు రైతుల పరిస్థితి చాలా ఘోరంగా ఉందన్నారు. నకిలీ విత్తనాలు నకిలీ పురుగు మందుల భయం.. ఒక పక్క అప్పులు చేసి పంటల సాగు చేస్తే మద్దతు ధర లేదని, దీనిపైన పాలకులకు ఏమాత్రం చొరవ చూపడం లేదు. అనంతపురం జిల్లా రైతులు కష్ట నష్టాలతో కొట్టుమిట్టాడుతున్నారు. ఇప్పటికైనా జిల్లాలో పాలకులు వ్యవసాయ రంగం నీటి పారుదలపైన దృష్టి పెట్టి అధిక నిధులు వచ్చే విధంగా కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ద్వారా జిల్లా సమితి ద్వారా అనంతపురం జిల్లా సమితి ద్వారా డిమాండ్ చేశారు. ఈ నెల 26వ తేదీన కలెక్టర్ కార్యాలయం వద్ద ఏపీ రైతు,కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే మహా ధర్నాకు తరలిరావాలని రైతులకు పిలుపునిచ్చారు.

ఆలోచనలే పారిశ్రామిక ఆవిష్కరణలు

..శ్రీ వెంకటటేశ్వర కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ (తిరుపతి) ప్రొఫెసర్ వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ : సమాజంలో ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలకు పరిష్కార మార్గాలు ఆలోచనలే పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు సదవకాశాన్ని ఇస్తుందని శ్రీ వెంకటటేశ్వర కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ (తిరుపతి) ప్రొఫెసర్ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం మదన పల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్‌లో మాస్టర్ అఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ (ఎంసిఏ) విభాగంలో కళాశాల ఎంటర్‌ప్రెన్యూర్ షిప్ డెవలప్మెంట్ సెల్ వారి ఆధ్వర్యంలో "బిల్డింగ్ ఏ సక్సెస్ ఫుల్ కెరీర్ యాజ్ యాన్ ఎంటం "ప్రెన్యూర్" అను అంశంపై అవగాహన సదస్సును నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒక వ్యక్తి పారిశ్రామి కవేత్తగా ఎదగడానికి ఉన్న మెళకువలను వివరించారు. పరిశ్రమలను అభివృద్ధి చేయడానికి రాష్ట్ర , కేంద్ర ప్రభు త్వాలు ఎంతో సహాయ సహకారాలను అందిస్తున్నాయని, వాటిని విద్యార్థులు ఏవిధంగా అందిపుచ్చు కోవాలో తెలిపారు. ప్రతి విజయవంతమైన ఉత్పత్తి, సేవ లేదా సంచలనాత్మక పరిష్కారం ఒకే ఆలోచనతో మొదలవు తుంది, అయితే ఇది దాని ప్రభావాన్ని, విజయాన్ని నిర్ణయించే అమలు అని అన్నారు. ఆలోచనను రియాలిటీగా మార్చడానికి దృష్టి, వ్యూహం, పట్టుదల, తరచుగా బహుళ రంగాలలో సహకారం అవసరం అని, స్పష్టమైన ఫలితంగా మార్చే ఈ ప్రక్రియ ప్రతి పరిశ్రమలో పురోగతిని నడిపిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.కల్పనా, విభాగాధిపతి డాక్టర్ యెన్ నవీన్ కుమార్, ఎంసిఏ ఈడి సెల్ కో ఆర్డినేటర్ కె.కవిత, డాక్టర్ సి.శివరాజ్ పాల్గొన్నారు.

బెలుగుప్పలో సత్యసాయి జన్మదిన వేడుకలు

99 మంది మహిళలకు 99 చీరలు పంపిణీ

నారాయణ సేవ నిర్వహించిన సాయి భక్తులు

విశాలాంధ్ర-బెలుగుప్ప : ఉమ్మడి అనంతపురం జిల్లా కరువు కాటకాలతో తల్లి డిల్లి పోతున్న రోజుల్లో వర్షాలు లేక పంటలు పండక తాగడానికి గుక్కెడు నీళ్లు లేక కరువు కాటకాలతో తల్లడిల్లిపోతున్న ప్రాంత ప్రజల దాహార్తిని తీర్చిన జల ప్రదాత ఎంతోమంది పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించిన విద్యాదాత దేశంలోని పలు రాష్ట్రాల ప్రజలకు ఉచితంగా ఉన్నత వైద్యం అందించిన వైద్య నారాయణుడు, అద్వైతం, మతం, ధర్మం సమాజం, ఆధ్యాత్మికం, నీతిబోధ, మత సామరస్యం, సకల ప్రాణాల పట్ల ప్రేమ అహింస, ఆయన మార్గాలని,ఆయన సేవా కార్యక్రమాలను ప్రపంచ వ్యాప్తంగా 130 దేశాల్లో 1200 సత్యసాయి కేంద్రాలలో ఉన్నాయి. అంతేగాక ప్రపంచవ్యాప్తంగా పది కోట్ల మంది భక్తులు ఆరాధిస్తున్న వ్యక్తి ,కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ భగవాన్ సత్యసాయిబాబా99వ జన్మదిన వేడుకలు బెలుగుప్ప సత్యసాయి భజన మందిరము లో శనివారం ఘనంగా నిర్వహించారు ఉదయం సత్యసాయి చిత్రపటానికి పుష్పాలంకరణ, అభిషేకాలు నిర్వహించి సోడోపచార పూజలు నిర్వహించడం జరిగింది. వచ్చిన భక్తులు స్వామి వారి పూజలు పాల్గొని మొక్కలు తీర్చుకున్నారు, అనంతరం 99 మంది మహిళలకు 99 చీరలను ఉచితంగా పంపిణీ చేశారు, నారాయణ సేవ కార్యక్రమాల భాగంగా భక్తులకు ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, సాయంత్రం సత్య సాయి భజన మందిరంలో భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాటిల్ శ్రీనివాస్ రెడ్డి, దొణతిమ్మ రాయుడు, బంగారు మల్లికార్జున, హరి, సాయిరాం, కాశీనాథ్, జగదీష్, హేమంత్ కుమార్ , ప్రకాష్ రెడ్డి శైలమ్మ , పూర్ణిమ, భువనేశ్వరి, త్రివేణి, తదితరులు పాల్గొన్నారు

పారిశుద్ధ్య కార్మికులకు పొరకలు కూడా ఇవ్వలేని దుస్థితిలో నగర పాలక సంస్థ

విశాలాంధ్ర-అనంతపురం : అనంతపురము నగర పాలక సంస్థ పారశుద్ధ్య కార్మికులకు పనిముట్లు వెంటనే ఇవ్వాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యం లో శనివారం పాతవూరు గాంధీ బజార్‌లో చెట్ల కొమ్మలతో రోడ్లు ఊడ్చి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్ మాట్లాడుతూ... నగరపాలక సంస్థలో అనేక అవినీతి అక్రమా లకు పాల్పడుతూ చేయని పనులకు కూడా లక్షల రుపాయలు బిల్లులు చేసుకుంటున్నారన్నారు. ప్రజలు రోగ్యాలు పాలవ కుండా నగరాన్ని శుభ్రంగా ఉంచుతున్న కార్మికులకు సంబంధించిన పనిముట్లు తెప్పించడానికి మాత్రం అధికారులు, పాలకవర్గం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. నగర జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్య లేకపోయినా పనిభారం ఎక్కువ ఉన్నప్పటికీ కార్మికులు నిత్యం పనిలో ఉన్నారన్నారు. నగర పాలక సంస్థ మొద్దునిద్ర వీడి కార్మికులకు పనిముట్లు వెంటనే ఇవ్వాలన్నారు. లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చిరంజీవి, సమితి సభ్యులు నాగేంద్ర బాబు, తిరుమలయ్య, దేవమ్మ, ఎర్రప్ప, నాయకులు మాధవయ్య, రామాంజి, కాంతమ్మ పాల్గొన్నారు.

హంద్రీ-నీవా కాలువలోకి దూసుకెళ్లిన బైక్ ..

- మృతి చెందిన మహిళ

విశాలాంధ్ర-ఉరవకొండ: పెద్ద కౌకుంట్ల గ్రామ సమీపంలో శుక్రవారం రాత్రి ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించిపోయి సమీపంలో ఉన్న హంద్రీనీవా కాలవలోకి బైక్ దూసుకెళ్లడంతో రాయంపల్లి గ్రామానికి చెందిన మాణిక్యమ్మ అనే మహిళ మృతి చెందగా ఆమె భర్త లాలుస్వామి ఈదుకుంటూ బయటపడ్డాడు. భార్య భర్తలు వై.రాంపురంలో దైవ దర్శనానికి వెళ్లి టూ వీలర్ లో వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాద ఘటనపై ఉరవకొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పంటల బీమా చేయించుకోండి

విశాలాంధ్ర-బొమ్మనహాల్: ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన కింద రబీ సీజన్లో సాగు చేస్తున్న పంటలకు ప్రతి రైతు బీమా చేయించుకోవాలని శనివారం బొమ్మనహల్ మండల వ్యవసాయ అధికారి సాయికుమార్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కౌలు రైతులు కూడా బీమా పథకానికి అర్హులే అన్నారు. ఎకరా వేరుశనగ పంటకు రూ.480, జొన్న పంటకు రూ.315, మొక్కజొన్న పంటకు రూ.525, పప్పు శనగ పంటకు రూ.450లు వరి పంటకు రూ.630 ప్రీమియం చెల్లించాలన్నారు. బ్యాంకుల ద్వారా పంట రుణం తీసుకున్న రైతులు ఎంపిక చేసిన పంటలకు పంట రుణం పొందిన సందర్భంలో సంబంధిత బ్యాంకు వారు ప్రీమియం వసూలు చేసి బీమా కంపెనీకి నేరుగా చెల్లిస్తారని, పంట రుణం తీసుకోని రైతులు సమీపంలోని కామన్ సర్వీస్ సెంటర్‌లో సచివాలయం లోని డిజిటల్ అసిస్టెంట్, పోస్ట్ ఆఫీసుల ద్వారా ప్రీమియం చెల్లించాలన్నారు. డిసెంబర్15వ తేదీ చివరి గడువు అన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

విశాలాంధ్ర - నార్పల : స్థానిక ప్రభుత్వ బాలికల పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని శనివారం ఎంపిడిఓ గంగావతి, విద్యాధికారి నారపరెడ్డితో కలిసి పరిశీలించారు. మధ్యాహ్న భోజన నిర్వాహకులతో మాట్లాడుతూ భోజనం నాణ్యత విషయంలో ఎటువంటి ఫిర్యాదులు వచ్చిన ఉపేక్షించే పరిస్థితి లేదని హెచ్చరించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య అధికంగా ఉండడంతో మధ్యాహ్న సమయంలో రెండు కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులు చేతులు కడిగే సింకులను, మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పాఠశాలలో నిర్వహిస్తున్న ఆధార్ సెంటర్‌ను ఎంపిడిఓ పరిశీలించారు.

తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధికి సన్మానం..

విశాలాంధ్ర-శింగనమల : తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులును అనంతపురంలోని ఆయన నివాసంలో ఏపీ నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎంఆదినారాయణను శనివారం పుష్ప గుచ్ఛాలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు, ఆది నారాయణ మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాల్లో క్రియాశీలకంగా పనిచేసే విధంగా నన్ను ప్రోత్సహించి అన్ని విధాలా అండగా నిలిచిన దండు శ్రీనివాసులుకి రుణపడి ఉంటానన్నారు, కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ నాయి బ్రాహ్మణ సహకార కమిటీ సభ్యులు వెంకటప్ప, తాడిమర్రి సురేంద్ర, వెంకట పాల్గొన్నారు.

క్రిమి నాశక మందులపై అవగాహన

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్ : మండలంలోని బ్యాడ్రహళ్లి, నార్త్ పాఠశాలలో పాఠశాలల హెచ్ఎం ఆధ్వర్యంలో సూక్ష్మ క్రిమి నాశక మందుల నిరోధకతపై అవగాహన సదస్సు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు శనివారం డాక్టర్ శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ ఈనెల 18వ తేదీ నుండి 24వ తేదీ వరకు యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్‌పై వారోత్సవాలు నిర్వహిస్తామన్నారు. డాక్టర్ సలహాలు లేకుండా విచ్చలవిడిగా మందులు వాడకం సరైనది కాదన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రమేష్, లైవ్ స్టాక్ అసిస్టెంట్ రామ్మూర్తి, హేమంత్ కుమార్, పుల్లారెడ్డి, శివకుమార్ పాల్గొన్నారు.

రైతు సేవా కేంద్ర సిబ్బందికి శిక్షణ

విశాలాంధ్ర-ఉరవకొండ: జిల్లా వనరుల కేంద్రం అనంతపురం వారి ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయ సమావేశం హాల్‌లో జిల్లా వ్యవసాయ అధికారి ఉమా మహేశ్వరమ్మ అధ్యక్షతన శనివారం ఉరవకొండ డివిజన్ రైతు సేవ కేంద్ర సిబ్బం దికి ఒకరోజు శిక్షణ నిర్వహించారు. జిల్లా వనరుల కేంద్రం నుండి పీడీ.మద్దిలేటి ఏడీఏ శైలజ కుమారి ఏవో శ్రీనివాసులు ఇప్పుడున్న ప్రధాన పంటల్లో చీడపీడలు వాటి నివారణ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సిబ్బందికి అవగాహన కల్పించారు. జెడీఏ ఉమా మహేశ్వర టెక్నికల్ ఏవోలు శ్రీ రాకేష్‌నాయక్, వెంకట్ కుమార్‌లు పంటల బీమా పథకం పప్పు సెనగకి రూ.450 చొప్పున డిసెంబర్ 15 లోపు ప్రీమియం చెల్లించాలన్నారు. పీఎం కిసాన్‌కు సంబంధించి రైతులకు వచ్చే సమస్యలు దాని పరిష్కరణ మార్గాలు వారు వివరించారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు రూ,2 లక్షల రూపాయల సబ్సిడీతో ఒక యూనిట్ అందజేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉరవకొండ డివిజన్ ఏడిఏ పద్మజా, ఏవోలు శుభకర్, మధుకర్, పెన్నయ్య, స్వాతి డివిజన్ ఏఈవోలు ఆర్ఎస్కే సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వాలకు నగదు అందజేత

విశాలాంధ్ర-రాప్తాడు: తెలుగుదేశం పార్టీలో సభ్యత్వం నమోదు కోసం రాప్తాడుకు చెందిన పంపు దుబ్బ నారాయణ రూ.20 వేలు, గంజి చిట్టి రాముడు రూ.10వేలు నగదును టిడిపి రాప్తాడు మండల ఇన్చార్జి ధర్మవరపు మురళీకి శనివారం అందజేశారు. టీడీపీలో రూ.వందతో సభ్యత్వం తీసుకుంటే రూ.5లక్షల వరకు ప్రమాద బీమా, వారి పిల్లల చదువులు, ఉద్యోగాల కోసం ఎన్టీఆర్ ట్రస్టు సాయం అందిస్తుందన్నారు. రూ.లక్ష చెల్లిస్తే శాశ్వత సభ్యత్వం ఉంటుందన్నారు. మాజీ ఎంపీటీసీ సాయినాథ్ నాయుడు తెలుగు రైతు అధ్యక్షుడు బోయ గోపాల్, తలారి అక్కులప్ప, తలారి శివ ఉన్నారు.

అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన పీడీ

విశాలాంధ్ర-గుత్తి: మున్సిపాలిటీ పరిధిలో సుందరయ్య కాలనీ, మండల పరిధిలోని చెర్లోపల్లి, గుంతకల్లు మండలం నక్కన దొడ్డిలో గల అంగన్వాడీ కేంద్రాలను ఐసీడీఎస్ పీడీ శ్రీదేవి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రంలోని పిల్లల రికార్డులను పరిశీలించారు. శాస్త్రీయ పరిజ్ఞానంపై పిల్లలకు అవగాహన కల్పించారు. అనంతరం పిల్లల బరువులను పరిశీలించారు. నక్కన దొడ్డిలో నూతనంగా నిర్మాణంలోఉన్న బాత్రూమ్ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో సీడీపీవో ఢిల్లీశ్వరి,సూపర్వైజర్ నాగేశ్వరి, పుష్ప, గౌరీ పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి

www.visalaandhra.com

కర్నూలు, ఆదివారం 24, నవంబర్ 2024

ఘనంగా సత్యసాయిబాబా 99వ జన్మదిన వేడుకలు

శ్రీ సత్య సాయి సేవ సమితి

విశాలాంధ్ర-ధర్మవరం: పుట్టపర్తి సత్యసాయిబాబా 99వ జన్మదిన వేడుకలను భక్తులు శనివారం పట్టణంలోని పలుచోట్ల ఘనంగా నిర్వహించుకున్నారు. ఇందులో భాగంగా పట్టణంలోని శ్రీ సత్య సాయి సేవాసమితి సుబ్బదాసు భజన మందిరంలో నారాయణ సేవ కార్యక్రమాన్ని కూడా సేవాదళ్ సభ్యులు సాంబశివుడు, వెంకటేశు, నాగిరెడ్డి, లక్ష్మీనారాయణ, కాకుమానిసాగర్ జనార్ధన నిర్వహించారు. అనంతరం 1400 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతేకాకుండా ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి వందలాదిమందికి మందులు పంపిణీ కూడా నిర్వహించారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, బ్రెడ్లు, బిస్కెట్స్, పండ్లు కూడా పంపిణీ చేశారు. సేవాదాతగా కంచి కొమ్మల శ్రీనివాస్ కలవల సుకుమార్ నిర్వహించడం పట్ల వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

పుట్టపర్తి బాబా సేవలు అమూల్యం..

భగవాన్ సత్యసాయి బాబా (ఎర్రగుంట) సేవా కమిటీ

విశాలాంధ్ర-ధర్మవరం : పుట్టపర్తి బాబా సేవలు అమూల్యమని, భారతదేశంలో పాటు ప్రపంచ దేశాలలో వారి సేవలు విలువ కట్టలేనివని పట్టణములోని ఎర్రగుంట వై.జంక్షన్‌లోని శ్రీ భగవాన్ సత్యసాయి బాబా సేవా కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పుట్టపర్తి బాబా జన్మదిన వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని, ప్రత్యేక పూజలు కూడా నిర్వహించడం జరిగిందని తెలిపారు. పుట్టపర్తి బాబా చేపట్టిన సేవా కార్యక్రమాలతోనే తాము స్ఫూర్తి పొంది ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. బాబా ఆశీస్సులతోనే నేడు ప్రపంచ స్థాయిలో వారి సేవా కార్యక్రమాలను ఇప్పటికి కూడా నిర్వహించడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. అనంతరం ఆరోగ్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్ కూడా పూజా కార్యక్రమంలో పాల్గొని, వారి చేతుల మీదుగా దాదాపు 800 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుంట సత్యసాయి బాబా సేవా కమిటీ సేవకులు, కమిటీ సభ్యులు, పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మార్చడమే ధ్యేయం

వైద్యరోగ్య శాఖ మంత్రిమంత్రి సత్యకుమార్ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 13 మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేత

విశాలాంధ్ర-పుట్టపర్తి: రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్గా మార్చడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర వైద్యరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అండగా ఉంటారని అన్నారుపుట్టపర్తిలోని స్థానిక ఎమ్మెల్యే పల్లె సిందూర రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం పుట్టపర్తి నియోజకవర్గంలోని 13 మంది లబ్ధిదారు లకు సుమారు 19 లక్షల ఆర్థిక సహాయాన్ని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్ర మంత్రి సత్యకుమార్ ,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్టాల్లో ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా ఉంటామని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఒక ఆర్థిక భరోసాను ఇచ్చారని పేర్కొన్నారు. కుటుంబం ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబ సభ్యులందరూ ఆనందంగా ఉంటారని కుటుంబంలో ఒకరు అనారోగ్యం పాలైతే కుటుంబం మొత్తం చెందుతుందన్నారు. పేదలకు కష్టం వచ్చినప్పుడు వారికి అన్నీ విధాలుగా ఇంటి పెద్ద కొడుకుగా ముఖ్య మం త్రి చంద్రబాబు నాయు దు అండగా ఉంటారని గుర్తు చేశారు. పుట్టపర్తి నియోజకవర్గం లోని బుక్కపట్నం చెందిన చీకటి నరేష్ కు రూ. 4,00,165లు, వెంగళమ్మ చెరువు చెందిన ఈడిగ నీళ్ల రమణకు రూ. 5 లక్షల13వేల134లు, పాముదుర్తి కాల సముద్రం రామక్క 18,000 ఓడి చెరువు మండలం కొండక మార్లకు చెందిన అల్లాబకేష్ రూ. 2,17,500లు, ఓడి చెరువు దేరంగుల ఆదర్శ్ 45000 కొండకమర్ల కొలిమి ముంతాజ్ వలీఖాన్ 2,24,100లు, పెగోళ్ల శంకరమ్మ రూ. 1,53,930లు మంత్రి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డి చేతులమీదుగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు.

కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలను మహారాష్ట్ర ప్రజలు తిప్పికొట్టారు

విశాలాంధ్ర-పుట్టపర్తి: కాంగ్రెస్ మోసపూరిత మహారాష్ట్ర ప్రజలు తిప్పి కొట్టారని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ అన్నారు. శనివారం స్థానిక బీజేపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరుస్తూ, అచంచలమైన విశ్వాసం ప్రకటిస్తూ మహారాష్ట్రలో బీజేపీని గెలిపించడం సంతోషంగా ఉందన్నారు. బీజేపీ విజయదుందుభిపై పుట్టపర్తి బిజెపి కార్యాలయం ఎదుట ఆ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకుని స్వీట్లు పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు. మంత్రి మాట్లా డుతూ తెలంగాణ నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున డబ్బు మూటలు తీసుకెళ్లి పంచినా ఆ పార్టీని ప్రజలు ఆదరించ లేదన్నారు. రేవంత్‌రెడ్డి మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను వంచించారని, తెలంగాణలో గ్యాస్ సిలిండర్ పంపిణీ చేస్తామని ఇప్పటివరకు పంపిణీ చేయలేనన్నారు బూటకపు ప్రచారాలు బూటకపు హామీలు ఇచ్చారు ప్రజలను మోసం చేశారు అందుకనే కాంగ్రెస్‌ను ఆదరించలేదని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మొదలుకొని, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఉత్తం కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీని వాసరెడ్డి డీకే శివకుమార్ ప్రచారం వేసినా ఫలితం లేకపోయిందన్నారు.

మానవ సేవ చేయడంతోనే నిజమైన సంతృప్తి ...

జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి

దుస్తులు పంపిణీ చేస్తున్న చిలకం మధుసూదన్‌రెడ్డి

విశాలాంధ్ర-ధర్మవరం : మానవసేవ చేయుటలోనే నిజమైన సంతృప్తి సంతోషం ఉంటుందని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని యాదవ వీధి 13 వ వార్డు జనసేన పార్టీ నాయకులు డిష్ రాజు ఏర్పాటుచేసిన సత్య సాయిబాబా 99 వ జన్మదిన వేడుకల కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో దుస్తుల పంపిణీ, అన్నదానం, రక్తదాన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం చిలక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ డిష్ రాజు చేపట్టిన ఈ కార్యక్రమం ఎందరికో స్ఫూర్తిదాయకమని తెలిపారు. వారు మొదటి నుంచి సేవా కార్యక్రమాలను చేస్తున్నారని గుర్తు చేశారు. అనంతరం చిలకం మధుసూదన్‌రెడ్డి, భార్య ఛాయా దేవి చేతుల మీదుగా 200 మందికి పైగా మహిళలకు చీరల పంపిణీ నిర్వహించారు. తదుపరి అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. తదుపరి రక్తదాన శిబిరాన్ని నిర్వహించి 130 మంది రక్తదాతల ద్వారా రక్త సేకరణ చేయడం గర్వించదగ్గ విషయమని తెలుపుతూ డిష్ రాజును ప్రత్యేకంగా అభినందించారు. పుట్టపర్తి సత్యసాయి బాబా సేవలు మరువలేనివని, ప్రపంచ స్థాయిలో ఆయన చేసిన సేవలను నేటికీ కూడా లక్షల్లో భక్తులు ఉండడం సేవా కార్యక్రమాలు చేయడం మరుపురాని సంఘటన అని తెలిపారు. ముఖ్యంగా పుట్టపర్తిలోని సూపర్ స్పెషాలిటీ ఆసు పత్రిలో కొన్ని లక్షల మందికి ఉచిత వైద్యమును అందించడం సంతోష దాయకమని తెలిపారు. వైద్యంతో పాటు తాగడానికి నీరును కూడా జిల్లాలో ఇవ్వడం ప్రజల అదృష్టమని తెలిపారు. కాబట్టే పుట్టపర్తి బాబా ప్రజల హృద యాలలో కొలువై ఉన్నారని తెలిపారు. పుట్టపర్తి బాబాను అందరూ స్ఫూర్తిగా తీసుకొని సాటి మనిషికి సహాయం చేయడంలో ముందుండా లని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొట్లూరు చంద్ర, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

ప్రభుత్వ జూ.బాలుర కళాశాల ప్రిన్సిపాల్ ప్రశాంతి

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో అతిథి ఆధ్యాపక పోస్టు కోసం దరఖాస్తు చేసుకోవాలని శనివారం ప్రిన్సిపాల్ ప్రశాంతి తెలిపారు. తమ కళాశాలలో ఆంగ్లం సబ్జెక్టు గెస్ట్ ఫ్యాకల్టీ కొరకు దరఖాస్తులు చేసుకోవాలని, తగిన అర్హతలు ఎంఏ ఇంగ్లీష్‌లో 50 శాతం ఉండాలని తెలిపారు. దరఖాస్తులను (బయోడేటాను) ఈనెల 26వ తేదీ లోపల కళాశాలకు పంపాలని తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 9441502151 సంప్రదించాలని కోరారు.

ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకంలో మార్పులు..

- ఎంపీడీవో సాయి మనోహర్

విశాలాంధ్ర-ధర్మవరం : ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకంలో కీలక మార్పులు - ఇక పై రెండు నెలల పాటు వరుసగా పెన్షన్ తీసుకోకపోయిన మూడో నెలలో ఒకేసారి ఆ మొత్తాన్ని చెల్లించే విధంగా ప్రభుత్వం నిర్ణయించిందని ఎంపీడీవో సాయి మనోహర్ తెలిపారు. శనివారం మాట్లాడుతూ రెండు నెలల పాటు వరుసగా పెన్షన్ తీసుకోకపోతే, మూడో నెలలో ఆ రెండు నెలల మొత్తాన్ని కలిపి మూడు నెలల పెన్షన్ మొత్తం ఒకేసారి అందించబడుతుందని తెలిపారు. మూడు నెలల పాటు వరుసగా పెన్షన్ తీసుకోకపోతే, వారిని శాశ్వత వలసదారులుగా గుర్తించి, వారి పెన్షన్ ఆపివేస్తారని, వారు తిరిగి తమ స్వస్థలానికి వచ్చిన తర్వాత పెన్షన్ పునరుద్ధరణ కోసం దరఖాస్తు చేసుకుంటే, వారికి తిరిగి పెన్షన్ అందించబడుతుందని తెలిపారు. పై విషయాలను పెన్షన్‌దారులు గమనించాలని తెలిపారు.

ఓటు వజ్రాయుధం లాంటిది..

డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్.. కతిజున్ కుప్రా

మాట్లాడుతున్న అధికారిని కతిజున్ కుప్రా

విశాలాంధ్ర-ధర్మవరం : ఓటు అనేది వజ్రాయుధం లాంటిదని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని డివిజనల్ పరిపాలన అధికారిని కతిజున్ కుప్రా తెలిపారు. శనివారం పట్టణంలోని రేగాటిపల్లి రోడ్ శ్రీ వివేకానంద డిగ్రీ కళాశా లలో, కళాశాల విద్యార్థులకు ఓటు హక్కు పై అవగాహనా సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఓటు అనేది రాష్ట్రంలో మంచి పరిపాలనకు శ్రీకారం చూపుతుందని తెలిపారు. ఓటును సద్వినియోగం చేసుకుంటే అభివృద్ధి కు మార్గదర్శకం సుగమం అవుతుందని తెలిపారు. 2025 జనవరి ఒకటవ తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు కూడా ఓటు నమోదు చేసుకోనుటకు అర్హులు అని తెలిపారు. ఓటు యందు ఫారం-6, ఫారం-6 ఏ, ఫారం-7, ఫారంబి8 వాటిపై కూడా అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఓటు హక్కు మీ జన్మ హక్కు అని వారు తెలిపారు. యువతరం ఓట్లు ప్రగతికి మెట్లు అని తెలిపారు. అనంతరం ప్రత్యేక ఓటు నమోదు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పలు పోలింగ్ బూత్ కేంద్రాలు పరిశీలించారు. అక్కడ ఉన్నటువంటి బీఎల్ఓలకు సూచనలు తీసుకోవలసిన జాగ్రత్తలను వారువివరించారు. కార్యక్రమంలో ఈడిటి ఈశ్వ రయ్య, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ రాఘవరెడ్డి, సిబ్బంది రాజ్‌కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ హర్షవర్ధన్, అధ్యాపక బృందం, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

25న చేపల చెరువుల వేలం

విశాలాంధ్ర-గుడిబండ : మండలంలోని రాళ్లపల్లి, మోరబాగల్ పంచాయతీలోగల చేపల చెరువుల వేలంపాట నవంబర్ 25 వ తేదీన సోమవారం నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శులు పరిపూర్ణా నందాచారి, రాజన్నలు తెలిపారు. ఈ సందర్భంగా వారు సర్పంచ్‌లు తిప్పేస్వామి లక్ష్మినారాయణ, మండల విస్తీర్ణ అధికారి నాగరాజు నాయక్‌ల సమక్షంలో 2024-25 ఫసలి సంవత్సరానికి గాను బహిరంగ వేలం పాటను 25వ తేదీన సోమవారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఈ వేలం పాటలో పాల్గొనే వ్యక్తులు మోరబాగల్ చెరువుకు 20,000 వేల రూపాయలను అలాగే రాళ్లపల్లి పరిధిలోని మదిగుబ్బ చెరువుకు 10,000 రూపాయలు, డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనవచ్చని అలాగే గ్రామపంచాయతీకి ఎటువంటి బకాయలు ఉండకూడదని. గ్రామపంచాయతీ షరతులతో వేలం పాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

వడ్డెర్ల అభివృద్ధికి కృషి చేస్తాం ..

విశాలాంధ్ర-కొత్తచెరువు: వడ్డెర్ల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. ఇటీవల శాసన సభలో వడ్డెర్ల స్థితిగతులపై ఆమె ప్రస్తావించారు. ఇందుకు స్థానిక వడ్డెర్ల టిడిపి నాయకులు ఆమెను ఘనంగా సన్మానించారు. అనంతరం వడ్డే ఓబన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఆమె నివాళులర్పించారు. ఈయన జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరేమన్నారు. ఈయన స్వాతంత్రం కోసం పోరాడి అమరులైనారన్నారు. అలాగే వడ్డెర్లు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్నారని, వారికి ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. కాంటాక్ట్ పనులలో రిజర్వేషన్లు క్వారీలు 25% రిజర్వేషన్ ఇవ్వాలని కోరుతామన్నారు. అలాగే వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలని, అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని వడ్డెర కార్పొరేషన్ కు ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, టిడిపి నాయకులు నల్లమాడ శంకర్, పద్మావతి,లక్ష్మీదేవి, నాగమణి, పెద్దక్క, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బాలయ్యకు ఘన స్వాగతం..



విశాలాంధ్ర:-చిలమత్తూర్ రూరల్: నియోజకవర్గ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ శనివారం బెంగళూరు ఎయిర్ పోర్ట్ నుండి హిందూపురం నియోజకవర్గానికి విచ్చేస్తుండగా కర్ణాటక సరిహద్దు టోల్గేట్ వద్ద మండల కన్వీనర్ రంగారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బాలయ్యకు పూల మాలలతో పుష్పగుచ్ఛాలతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సబ్సిడీ విత్తన వేరుశనగ పంపిణీ..

విశాలాంధ్ర-రొళ్ల: మండలంలోని రైతులు రబిలో వ్యవసాయ బోరు బావుల కింద సాగు చేసే విత్తన వేరుశనగ కాయలను ప్రభుత్వం నుండి 40 శాతం సబ్సిడీతో పంపిణీ చేస్తున్న విత్తన వేరుశనగ కాయలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎంపీపీ కృష్ణప్ప,నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి, టీడీపీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు దానప్ప పాళ్యం నాగరాజు యూనిట్ ఇంచార్జ్ హేమంత్ కుమార్ శ్రీనివాసులు, కృష్ణారెడ్డి పేర్కొన్నారు. గుడ్డగురికి సేవా కేంద్రంలో శనివారం వేరుశనగ విత్తన కాయలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రబి సీజన్లో బోరు బావుల ఉన్న రైతులు వేరుశనగ పంట సాగు చేసుకునే రైతులు ఇదివరకే రైతు సేవా కేంద్రంలో ముందుగా డబ్బు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు రైతు సేవా కేంద్రంలో రాయితి విత్తన వేరుశనగ విత్తన కాయలు పంపిణీ చేశామని తెలిపారు ఆసక్తిగల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తపాలా కార్యాలయంలో వ్యక్తిగత ఖాతా తెరవండి..

విశాలాంధ్ర-నంబులపూలకుంట: తపాలా కార్యాలయాలలో సులువుగా వ్యక్తిగత ఖాతా ప్రారంభించవచ్చని కదిరి పోస్టల్ ఇన్స్పెక్టర్ గోవర్ధన్ నాయక్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని తపాలా కార్యాలయాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎన్ పి కుంట, పి. కొత్తపల్లి, పెడబల్లి ,మర్రికొమ్మదిన్నె, గౌకనపల్లి, టి ఎన్ పల్లి, వెలిచెలిమల, ధనియానిచెరువు గ్రామాలలోని తపాలా కార్యాలయాల నందు కేవలం రెండు వందల రూపాయలకే సులువుగా వ్యక్తిగత ఖాతాలను ప్రారంభించవచ్చని తెలిపారు. సామాన్య ప్రజలకు సౌలభ్యంగా రికరింగ్ డిపాజిట్లు, సుకన్య సంపృద్ధి యోజన,త్రైమాసిక,అర్ధ సంవత్సర,వార్షిక డిపాజిట్లు చేసుకునే అవకాశం ఉందన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాల సొమ్ములు కూడా జమ అవుతాయని, ఈ అవకాశాన్ని గ్రామీణ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు.

సభ్యత్వ నమోదులో రాప్తాడును ముందంజలో ఉంచుదాం

▶ ఎమ్మెల్యే పరిటాల సునీత

విశాలాంధ్ర-రామగిరి : టీడీపీ సభ్యత్వ నమోదులో నియోజకవర్గాన్ని అగ్ర స్థానంలో నిలిపేలా ప్రతి ఒక్కరూ చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. శనివారం చెన్నేకొత్తపల్లి, రామగిరి మండల కేంద్రాల్లోని టీడీపీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఆరు మండలాల్లో రాప్తాడు, ఆత్మకూరు మండలాలు సభ్యత్వ నమోదులో అగ్రస్థానంలో ఉండగా.. ఈ రెండు మండలాలు వెనుకంజలో ఉన్నాయన్నారు. నియోజక వర్గంలో 65 వేలకు పైగా టార్గెట్ పెట్టుకున్నామని, ఇప్పటికే సగానికి పైగా పూర్తి చేశారన్నారు. కొన్ని క్లస్టర్ల పరిధిలో అనుకున్న టార్గెట్ కన్నా ఎక్కువ చేయడం ఆనందంగా ఉందన్నారు. పార్టీకి కార్యకర్తలే బలమని, అధికారంలో లేనప్పుడే పార్టీపై ప్రజలకు ఎంతో నమ్మకం ఉండేదని.. ఇప్పుడు మరింత పెరిగిందన్నారు. ఇలాంటి సమయంలో సభ్యత్వ నమోదుకు ముందుకు వస్తున్నా కొందరు నాయకులు సరిగా ప్రోత్సహించడం లేదన్నారు. గత ఎన్నికల్లో న్యూట్రల్‌గా ఉన్న వారంతా టీడీపీ వైపు మొగ్గు చూపారన్నారు. పైగా అధికారంలోకి వచ్చినప్పటి నుండి పింఛన్ల పెంపుతో పాటు పలు హామీలు నెరవేర్చడంతో సంతృప్తిగా ఉన్నారన్నారు. నాయకులు, కార్యకర్తలు మరింత చొరవ చూపి సభ్యత్వ నమోదు చేయించా లన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకు రావాలన్నారు. పింఛన్లు, రేషన్ కార్డుల తొలగింపు, కొత్తవి త్వరలోనే వస్తాయన్నారు. స్థానిక ఎన్నికల నేపథ్యంలో సభ్యత్వ నమోదు ఎక్కువగా ఉంటే.. ఫలితాలు అంత బాగా ఉంటాయన్నారు. గ్రామాల్లో అనారోగ్యంతో బాధపడుతూ చికిత్సలు తీసుకున్న వారికి సీఎంఆర్ఎఫ్ ఫండ్స్ ఇస్తున్నారని.. వీటిని కూడా సద్వినియోగం చేసుకోవాలన్నారు. బాధితుల వద్దకు వెళ్లి వీటి ఫైల్ తమ వద్దకు వచ్చేలా చేయాలన్నారు. సభ్యత్వ నమోదులో మనకిచ్చిన టార్గెట్ కచ్చితంగా త్వరలో చేరుకుంటామని.. అయితే అంతకు మించి చేయాల్సిన బాధ్యత మీ పై ఉందని శ్రేణులకు ఎమ్మెల్యే సూచించారు.

వైజాగ్ న్యాయవిద్యార్థిపై అత్యాచారాన్ని నిరసిస్తూ ఆందోళన ..

విశాలాంధ్ర-ధర్మవరం: వైజాగ్ లా స్టూడెంట్ పై గ్యాంగ్ రేప్‌ను నిరసిస్తూ, ధర్మవరం పట్టణంలో ఆల్ ఇండియా లాయర్ యూనియన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఇడపాబత్తిని ప్రసాద్, న్యాయవాదులు సుమలత, బాలా త్రిపసుందరి, భార్గవి వారు మాట్లాడుతూ, విద్యార్థిని పట్ల అమానుషంగా ప్రవర్తించిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. కళాశాలల్లో విద్యార్థినిల సమస్యల పై తరచుగా కౌన్సెలింగ్ నిర్వహించాలన్నారు. మీడియా, సినిమాల్లో అశ్లీలతను నియంత్రించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్త్రీలపై దాడులను అరికట్టాలని, దాడులను పాల్పడేవారిని త్వరితగతిన శిక్షించేందుకు తగిన యంత్రాంగాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు నరేంద్ర, నంద, కళాశాల పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

విశాలాంధ్ర-అగళి : మండలంలోని రామనపల్లి గ్రామం లో సీసీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు చలపతి ఆధ్వర్యం లో ప్రారంభించారు. మండలానికి ఉపాధి హామీ పథకం కింద 3 కోట్లతో సీసీ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఈ మేరకు రామనపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిం చారు. తొలుత మట్టి రోడ్డును చదును చేసి రోలింగ్ చేసి ఆ తరువాత జి ఎస్ బి పరచి రోలింగ్ చేసి 7 ఇంచీలు సీసీ రోడ్డు ను ప్రారంభించారు. దీంతో ఆగ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే ఎంఎస్‌రాజు నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి నేతృత్వంలో గ్రామాల్లో సీసీ రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టినట్లు సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు చలపతి తెలిపారు.

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

విశాలాంధ్ర-చిలమత్తూర్ రూరల్: చిలమత్తూరు మండలంలో 33/11కెవి మొరంపల్లి సబ్ స్టేషన్, కొడికొండ సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మత్తులు కారణంగా నేడు ఆదివారం విద్యుత్తులో అంతరాయం, ఈ నేపథ్యంలో ఇండస్ట్రియల్ ,విద్యుత్ వినియోగ దారులకు తీయజేయడం ఏమనగా ఉదయం 11.00గంటల. నుండి సాయంత్రం 4.00 గంటల వరుకు 33/11కెవి సబ్ -స్టేషన్ నందు అత్యవసర మరమ్మతులు కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేయబడును.కావున పైన పేర్కొబడిన ప్రాంతాల్లో విద్యుత్ వినియోగదారులు విద్యుత్ శాఖ అధికారులకు సహకరించాలని విద్యుత్ వినియోగదారుల ను ఆ శాఖ అధికారి జయవర్ధన్ రెడ్డి కోరడమైనది.

ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ,...

విశాలాంధ్ర-చిలమత్తూర్ రూరల్: మండల కేంద్రంలో శనివారం డిప్యూటీ తహసిల్దార్ జగన్నాథ్ ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థుల చేత ర్యాలీ నిర్వహించి ఓటు హక్కు పై అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు అనేది వజ్రాయుధం లాంటిదని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. 2025 జనవరి ఒకటవ తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు కూడా ఓటు నమోదు చేసుకోనుటకు అర్హులు అని తెలిపారు. ఓటు యందు ఫారం-6, ఫారం-6 ఏ, ఫారం-7, ఫారంబి8%ా% వాటిపై కూడా అవగాహన కల్పించారు. బిఎల్ఓ లకు సూచనలు, తీసుకోవలసిన జాగ్రత్తలు సూచించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వ నమోదు వేగవంతం

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలోని కొంకల్లు గ్రామంలో మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ల ఆదేశాలతో కొంకల్లు గ్రామ పంచాయతీలో తెలుగుదేశం పార్టీ 2024-26 సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు ఈ క్రమంలో డాక్టర్ సెల్ అధ్యక్షుడు కృష్ణమూర్తి మాట్లాడుతూ టీడీపీ సభ్యత్వ నమోదు చేసుకున్న కార్యకర్తల కు ప్రమాద వ శాత్తూ మరణించిన వ్యక్తి కి ఇన్సూరెన్స్ రెండు లక్షలు నుండి ఐదు లక్షల వరకు మట్టి ఖర్చులకు పది వేల రూపాయిలు పార్టీ తరపున అందజేస్తారని కార్యకర్తలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సెల్ అధ్యక్షులు కొంకల్లు కృష్ణ మూర్తి,బూత్ కన్వీనర్ నాగరాజు,బీసీ సెల్ తాలూకా అధ్యక్షులు రామాంజనేయులు,టి.ఎన్.ఎస్.ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మురళిబాబు మాజీ ఉపసర్పంచ్ నరసింహమూర్తి,టీడీపీ నాయకులు నరసింహప్ప భోజన్న నరసింహమూర్తి, శివకుమార్, ఒబన్న,పుట్టప్ప తదితరులు పాల్గొన్నారు.

కొంకల్లు గ్రామ పంచాయతీకి రూ.2.15 లక్షల ఆదాయం

విశాలాంధ్ర-గుడిబండ : మండలంలోని కొంకల్లు గ్రామం చెరువు వేలంపాట మండల విస్తీర్ణ అధికారి, సర్పంచ్ కవిత ఓబన్న, కార్యదర్శి హరీష్ ల ఆధ్వర్యంలో శనివారం వేలంపాట నిర్వహించారు. ఈ వేలంపాటలో గుడిబండ గ్రామానికి చెందిన ఈ. గోవిందరాజులు అత్యధిక వేలంపాట రెండు లక్షల 15 వేల రూపాయలకు చెరువు లో చేపలు పెంపకానికి సొంతం చేసుకున్నాడు. ఈ క్రమంలో మండల విస్తీర్ణ అధికారి నాగరాజు నాయక్ మాట్లాడుతూ 2024-25 ఫసలి సంవత్సరానికి గాని వేలంపాట నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా వైకాపా పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, ఆదివారం 24, నవంబర్ 2024

ఎన్‌డీఏతోనే అభివృద్ధి : మంత్రి

విశాలాంధ్ర-ధర్మవరం: ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ శనివారం ధర్మవరం పట్టణంలో వివిధ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఎన్డీఏ కార్యాలయంలో నాయకులతో, కార్యకర్తలతో సమావేశమైన పిదప విలేకరులతో మాట్లాడుతూ నేడు మహారాష్ట్ర లో బిజెపి అత్యధిక మెజార్టీతో గెలుపొందడం అతిపెద్ద రాజకీయ పార్టీగా వెలుగొందిం దని తెలిపారు. నేడు ఎన్డీఏ ప్రభుత్వం హయాంలో ఏపీ తప్పక అభివృద్ధి బాటలో నడుస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం అప్పుల పాలు చేసిందని తెలిపారు. పేదరికాన్ని మరింత పేదరికంగా చేశారని మండిపడ్డారు. ఇప్పటికే ఎన్డీఏ ప్రభుత్వం ఐదు నెలలు వచ్చి ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. అన్ని వర్గాల వారికి సమ న్యాయం చేస్తూ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. తదుపరి ఎన్టీఆర్ సర్కిల్లో బాబా జన్మదిన వేడుకల్లో పాల్గొని, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శ్రీ సత్యసాయి సేవా సమితి చేస్తున్న సేవలను కొనియాడారు. ఎర్రగుంటలోని వైయస్సార్ సర్కిల్ వద్ద పుట్టపర్తి బాబా 99వ జన్మదిన వేడుకల్లో పాల్గొని బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారి చేతుల మీదుగా అన్నదాన కార్య క్రమాన్ని కూడా నిర్వహించారు. రావులచెరువు లోని చెరువును వారి సందర్శించి, జలహారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. తదుపరి ధర్మవరం చెరువును సందర్శించి, ఆయకట్టుకు నీరును విడుదల చేశారు. జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి, ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరాములు పాల్గొన్నారు.

ఇకపై 20 నిమిషాల్లోనే ఈసీ..

విశాలాంధ్ర-కణేకల్లు: ఇక పై 20 నిమిషాల్లోనే ఈసీ.. ఆన్ లైన్ ద్వారా మీ చేతుల్లోనే అందుబాటులో ఉంటుంది. ఇకనుండి స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ అందిస్తున్న విభిన్న రకాల సేవలు ఇప్పుడు మరింత సులభతరం అయ్యాయి. అటు సబ్ కోసం రిజిస్ట్రార్ కార్యాలయానికి కానీ, ఇటు మీ సేవా కేంద్రానికి గానీ నేరుగా వెళ్లవలసిన అవసరం లేకుండానే ఈసీ, సీసీ వంటి సేవలు అందుకునే అవకాశం లభించింది. సగటు పౌరుడు సైతం తనకు అందుబాటులో ఉన్న ప్రాంతం నుండి ఆన్‌లైన్ విధానంలో అవసరమైన రుసుమును స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖకు చెల్లించటం ద్వారా ఈసీ, సీసీలను క్షణాల వ్యవధిలో పొందే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. ఇందుకోసం స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ తన వెబ్ సైట్ ద్వారా చెల్లింపు గేట్ వే ను అభివృద్ధి పరిచింది. ఇది మంచి పనితీరును ప్రదర్శిస్తూ ఉండటంతో ఎన్‌కంబరెన్స్, సర్టిఫైడ్ కాపీలు ఆన్‌లైన్‌లో తక్షణమే పొందగలిగే వెసులుబాటు లభించింది. నిజానికి ఆన్ లైన్ సౌకర్యాన్ని అందిపుచ్చుకోలేని గ్రామీణ ప్రాంత వాసులు మీ సేవ ద్వారా కూడా ఎన్‌కంబరెన్స్, సర్టిఫైడ్ కాపీలను అందు కోవచ్చు. దానికి ఎటువంటి పరిమితులు లేవు.

సబ్ రిజిస్ట్రార్ కేంద్రానికి వెళ్లాల్సిన అవసరం లేకుండానే.. గతంలో ఈ సేవలను పొందేందుకు ప్రతి ఒక్కరూ మీసేవా కేంద్రానికి వెళ్లవలసి వచ్చేది. కొత్త ప్రభుత్వం ఆ శ్రమను సైతం తగ్గించాలని నిర్ణయించింది. ఫలితంగా అందుబాటు లోకి వచ్చిన ఆన్ లైన్ విధానం సత్ఫలితాలను ఇస్తుంది. నిర్ణీత దరఖాస్తును నింపి దానిని సబ్ రిజిస్ట్రార్ లేదా మీ సేవా కేంద్రానికి తీసుకువెళ్లవలసిన అవసరం లేకుండా పోయింది. గతంలో ఎన్‌కంబరెన్స్, సర్టిఫైడ్ కాపీ సేవల కోసం మీసేవలో దరఖాస్తు చేసిన తరువాత, అది సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి చేరుకుని, అక్కడ తగిన అనుమతులు పొందిన తదుపరి మీసేవలో జరిగే డౌన్ లోడ్ ప్రక్రియ ద్వారా మాత్రమే డాక్యుమెంట్‌ను పొందగలిగే వారు. ఫలితంగా మితిమీరిన కాలయాపన జరిగేది. రెండు, మూడు రోజుల సమయం తీసుకునేది. సెలవు రోజులు వస్తే అది మరింత ఆలస్యం అయ్యే అవకాశం ఉండేది. దరఖాస్తుదారు కనీసం రెండు నుండి మూడు సార్లు మీసేవ కార్యాలయానికి తిరిగవలసి వచ్చేంది. ఇప్పుడు అతి తక్కువ వ్యవధిలో అవసరమైన డాక్యుమెంట్ ప్రజలకు చేరుతోంది.

మధ్యవర్తుల ప్రమేయానికి చెక్.... గతంలో దరఖాస్తుదారుడు చెల్లించిన ఫీజులు మీ సేవా విభాగానికి జమ అయ్యేవి. ఇప్పుడు నేరుగా స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖకు జమపడు తున్నాయి. ప్రస్తుత ప్రక్రియలో మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ఈసీ, సీసీలు పొందగలుగుతున్నారని రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పీ సిసోడియా తెలిపారు. మీ సేవా కేంద్రాలలో సేవలు అందుబాటులో లేవన్నది నిజం.

విద్యార్థి జీవితం పట్టుదలతో రాణించాలి.. సీఐ

విశాలాంధ్ర గుత్తి పట్టణం సాయి డిగ్రీ కళాశాలలో కాలేజీ డే ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు రెడ్డి, కళాశాల సీఈఓ శ్రీరాములు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీఐ వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదవాలని తల్లిదండ్రుల ఆశయా లను నెరవేర్చే విధంగా ప్రయత్నం చేయాలని బాగా చదివి తల్లిదండ్రులకు గురువులకు కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు.అనంతరం కళాశాల అధ్యాపక బృందం సీఐ వెంకటేశ్వర్లు కు శాలువా కప్పి సన్మానం చేశారు. పిఆర్ఆర్ ఎంబిఏ కళాశాల ప్రిన్సిపాల్ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి చేసుకోవాలని కోరారు.. కళాశాల సీఈవో శ్రీరాములు మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదవాలని ఈరోజు కష్టపడి చదివితే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకుంటారని చదువు పట్ల అశ్రద్ధ చూపకూడదని ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే విద్య తప్పనిసరి అని పేర్కొన్నారు.

ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చదువుతోపాటు సమాజంలోని పరిస్థితుల పట్ల అవగాహన కలిగి ఉండాలని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు.అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలుతో అలరించారు. ఈ కార్యక్రమంలో సాయి డిగ్రీ కళాశాల అధ్యాపక అధ్యాపకేత్ర బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా భగవాన్ సత్యసాయి బాబా జయంతి వేడుకలు

విశాలాంధ్ర-ఉరవకొండ: వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామంలో భగవాన్ సత్యసాయి 99వ జయంతి వేడుకలను ఘనం గా నిర్వహించారు. వాటర్ లైన్ మ్యాన్ జయన్న ఆధ్వర్యం లో సత్య సాయిబాబా చిత్రపటానికి పూల మాల వేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో కలిసి కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచుకున్నారు. విద్యార్థులకు నోటు పుస్తకాలు స్థానిక మహిళ లకు చీరలు పంపిణీ చేశారు. సత్యసాయి బాబా జీవితం గురించి విద్యార్థులకు. తెలియజేశారు. ఈ సందర్భంగా జయన్న మాట్లాడుతూ అందరినీ ప్రేమించండి, అందరికీ సేవ చేయండి, ఎప్పటికీ సహాయం చేయండిని ఎప్పుడు ఎవరిని బాధించ కండి అని తెలియజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి సాయంత్రం భగవాన్ సత్యసాయిబాబా చిత్రపటం గ్రామంలో ఊరేగించారు. జయన్న కుటుంబ సభ్యులు పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పుట్టపర్తి ఖ్యాతిని చాటిన భగవాన్ సత్యసాయిబాబా..

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్తచెరువులో సత్యసాయి బాబా 99వ జన్మదిన వేడుకలను భక్తులు ప్రజలు సత్యసాయి సేవా సమితి వారు ఘనంగా నిర్వహించారు. సత్యసాయి భజన మందిరం, నెహ్రూ కూడలిలో, పాత ఆంధ్ర బ్యాంకు వద్ద, సత్యసాయి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్యసాయి బాబా ప్రజలకు చేసిన సేవలు మరువ లేనిమన్నారు. విద్య వైద్యం తాగునీరు వీటిని ప్రజలకు నిత్యము అందుబాటులో ఉంచారన్నారు. పుట్టపర్తి ఖ్యాతిని ప్రపంచ దేశాలకు తెలియజేశారు అన్నారు. అనంతరం ఎలమందల రవి, మెడికల్ స్టోర్ సుబ్రహ్మణ్యం, సత్యసాయి భక్తులు, అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శంకర్ బాబు, నాగేంద్ర ,రఘు, కేశవరెడ్డి, వెంగముని, బెల్లం నజీర్, తదితరులు పాల్గొన్నారు.

సీఆర్పీఎఫ్ హెడ్ కానిస్టేబుల్‌కు స్వగ్రామంలో అంత్యక్రియలు

విశాలాంధ్ర-అనంతపురం: వజ్రకరూరు మండలం కొనకొండ్లకు చెందిన బి.రమేష్ హైదరాబాద్ మూడవబెటాలియన్ లో సీఆర్పీఎఫ్ హెడ్ కానిస్టేబుల్ గాపని చేస్తున్నాడు. ఇతను అనారోగ్యంతో నిన్న హైదరాబాద్ లో చనిపోయారు. స్వగ్రామమైన వజ్రకరూరు మండలం కొనకొండ్లలో ఆయన మృత దేహానికి అంత్యక్రియలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ సంతాపం వ్యక్తం చేశారు. ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు చేపట్టారు. అంతిమ యాత్రలో వజ్రకరూరు ఎస్సై నాగస్వామి పాల్గొని పాడె మోశారు. స్థానిక పోలీసులు కన్నీటి వీడ్కోలు పలికారు. సి ఆర్ పి ఎఫ్ ఇన్స్పెక్టర్ ఎం .వి .కృష్ణయ్య, మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొన్నారు.

డిపిఓను మర్యాదపూర్వకంగా కలిసిన యాడికి సర్పంచ్ పండు అనురాధ

విశాలాంధ్ర-యాడికి: యాడికి మేజర్ పంచాయతీ సర్పంచ్ పండు అనురాధ భర్త పండు శ్రీరాములు ఇంచార్జ్ ఈఓ లక్ష్మేంద్ర కుమార్ శనివారం డిపిఓ నాగరాజు నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. ముందుగా పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు అనంతరం గ్రామ పంచాయతీ సమస్యలు అభివృద్ధి పనుల గురించి తెలియజేశారు.

టిడిపి సభ్యత్వంతో భవిష్యత్తుకు భరోసా

విశాలాంధ్ర బొమ్మనహాళ్: తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకుంటే భీమా సౌకర్యం లభిస్తుందని ప్రజలకు అవగాహన కల్పించి సభ్యత్వం చేయించాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాజీ సింగల్ విండో అధ్యక్షులు కొత్తపల్లి మల్లికార్జున అన్నారు శనివారం మండలంలోని బొమ్మనహాళ్ గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టారు తెలుగుదేశం పార్టీ సభ్యత్వంతో ప్రమాద బీమా ఇస్తున్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పయ్యావుల నాగరాజు, స్టోర్ డీలర్ల ఉపాధ్యక్షులు తిప్పేస్వామి, మాజీ ఎంపీటీసీ కించప్ప, దేవగిరి వన్నూరు స్వామి, సూరి తదితరులు పాల్గొన్నారు

వైభవంగా శ్రీవారి పల్లకి ఉత్సవం

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మండలం పెన్నాహోబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీవారి పల్లకి ఉత్సవం కార్యక్రమం శనివారం సాయంత్రం వైభవంగా జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేత నరసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభయమానంగా తీర్చిదిద్దిన పల్లకిలో కొలవ దీర్చి ఆలయము చుట్టూ ప్రదక్షణ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సాకే రమేష్ బాబు అర్చకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

జేఎన్టీయూలో ఘనంగా ఎన్‌సిసి వేడుకలు ప్రారంభం

ఎన్‌సిసి క్యాడెట్లకు బహుమతులిస్తున్న కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ కులకర్ణి

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ: జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో 76 వ ఎన్ సి సి వేడుకలను బెటాలియన్ ఎన్‌సిసి కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ కులకర్ణి ప్రారంభించారు.విశ్వవిద్యాలయం ఆవరణంలో మొక్కలు నాటి, ఆవరణంలో ఉన్న విగ్రహాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ సేవలో పాల్గొనే అద్భుత అవకాశం, సమాజ అభ్యున్నతికి తోడ్పాటును అందించే, ఉజ్వల భవితకు పునాది అన్నారు. క్యాడెట్లకు వివిధ రకాల ఆటలు, సాంస్కృతిక, వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కెప్టెన్ డాక్టర్ శారద,చైతన్య డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్ సత్యనారాయణ,డాక్టర్ గొల్లా పిన్ని సీతారామ శాస్త్రి, విశ్రాంతి ఇంగ్లీష్, సుభేదార్ మేజర్ బల్బీర్ సింగ్ ఇతర అధికారులు, 200 మంది క్యాడెట్స్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్డీఏ కార్యాలయంలో ఘనంగా బీజేపీ సంబరాలు

విశాలాంధ్ర-ధర్మవరం : మహారాష్ట్రలో బీజేపీ అత్యధిక మెజార్టీతో గెలుపొంది ఓ మంచి గుర్తింపు ప్రజల ద్వారా పొందడం, విజేత కావడం పట్ల ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తోపాటు బిజెపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొని కార్యాలయ ఆవరణములో బాణాసంచా కాలుస్తూ తమ సంబరాలను జరుపుకున్నారు. అనంతరం సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేపట్టిన సంక్షేమ పథకాలు దేశ ప్రజల హృదయాలలో గూడు కట్టుకున్నాయని, అందుకే మహారాష్ట్రలో ఓటమి ఎరుగని పార్టీగా బిజెపి గెలుపొందడం సంతోషించే తగ్గ విషయమని తెలుపుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఒకరినొకరు మిఠాయిలు పంపిణీ చేసుకుంటూ కూడా నాయకులు కార్యకర్తలు సంబరాలతో శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

ఆధార్ సెంటర్లు ఏర్పాటు చేయండి

విశాలాంధ్ర-తాడిపత్రి: ప్రభుత్వ పాఠశాలల్లో ఆధార్ సెంటర్లు ఏర్పాటు చేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ మునిసిపల్ అధికారులను డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ ఆధ్వర్యంలో ధర్నా చేసి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ అధికారి దాశరథికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చిరంజీవి యాదవ్ మాట్లాడుతూ ఆపార్ ఐడి నమోదు విషయంలో జనన సర్టిఫికెట్లలో సవరణలు ఉంటే వాటిని సవరణ చేసేందుకు ప్రజలు వస్తున్నారు. కానీ మున్సిపల్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ ఒకరే ఉండడంతో జనన సర్టిఫికెట్లో సవరణ ఎక్కువ రోజులు పడుతుంది. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున ప్రజల సౌకర్యార్థం అదనంగా ఇద్దరు ఆపరేటర్లను నియమించాలని కోరుతున్నాం. అలాగే ఆధార్ కార్డులో సవరణల కోసం ప్రజలు ఆధార్ సెంటర్లకు వెళుతూ ఉంటే ఆధార్ సెంటర్ల వద్ద వంద నుండి వేల రూపాయలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. కావున ఆధార్ సెంటర్ల వద్ద దోపిడీని అరికట్టాలన్నారు. అంతేకాకుండా ఆపార్ ఐడి విద్యార్థుల నమోదు అయిపోయేంత వరకు ప్రభుత్వ స్కూళ్లలో ఆధార్ సెంటర్లు ఏర్పాటు చేసి విద్యార్థుల తల్లిదండ్రుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శులు శ్రీరాములు, రామాంజనేయులు ఏఐటీయూసీ నాయకులు ఉమా గౌడ్, రవికుమార్, రమణ పాల్గొన్నారు.

వైజాగ్ న్యాయవిద్యార్థిపై అత్యాచారాన్ని నిరసిస్తూ ఆందోళన

విశాలాంధ్ర-ధర్మవరం: వైజాగ్ లా స్టూడెంట్ పై గ్యాంగ్ రేప్‌ను నిరసిస్తూ, ధర్మవరం పట్టణంలో ఆల్ ఇండియా లాయర్ యూనియన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఇడపాబత్తిని ప్రసాద్, న్యాయవాదులు సుమలత, బాలా త్రిపసుందరి, భార్గవి వారు మాట్లాడుతూ, విద్యార్థిని పట్ల అమానుషంగా ప్రవర్తించిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. కళాశాలల్లో విద్యార్థినిల సమస్యల పై తరచుగా కౌన్సెలింగ్ నిర్వహించాలన్నారు. మీడియా, సినిమాల్లో అశ్లీలతను నియంత్రించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్త్రీలపై దాడులను అరికట్టాలని, దాడులను పాల్పడేవారిని త్వరితగతిన శిక్షించేం దుకు తగిన యంత్రాంగాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థి సంఘం నాయకులు నరేంద్ర, నంద, కళాశాల పాల్గొన్నారు.

రైతాంగ, కార్మిక వ్యతిరేక విధానాలపై 26న మహాధర్నా

విశాలాంధ్ర-యాడికి: రైతాంగ, కార్మిక వ్యతిరేక విధానాలపై 26న కలెక్టరేట్ ఎదుట మహా ధర్నా నిర్వహిస్తున్నామని, దీనికి అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి.చిన్నప్పయాదవ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు టీ.రంగయ్య పిలుపునిచ్చారు. శనివారం ఏపి, రైతు, కార్మిక, ప్రజాసంఘాల తాడిపత్రి తాలుకా సమన్వయ సమితి ఆధ్వర్యంలో యాడికి మండల కేంద్రంలో సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశానికి వ్యకాసం జిల్లా అధ్యక్షులు టీ.రంగయ్య అధ్యక్షతన వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా రైతు సంఘం అధ్యక్షులు, డి.చిన్నప్ప యాదవ్ సిపిఐ సీనియర్ నాయకులు, వైసూర్యనారాయణరెడ్డి, నీలూరు లక్ష్మయ్య జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు వెంకట రాముడు యాదవ్ ముస్లీం మైనారిటీ నాయకులు సీపీఐ జిల్లా సమితి సభ్యులు జూటూరు మహమ్మద్ రఫీ హాజరయ్యారు. ఈ సందర్భంగా డి.చిన్నప్ప యాదవ్, రంగయ్య మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టేది రైతులు సర్వ సంపదలు సృష్టించేది కార్మికులు.. అయితే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి రైతు కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నదన్నారు. ముఖ్యంగా వ్యవసాయాన్ని సర్వనాశనం చేయడానికి మూడు నల్ల వ్యవసాయ చట్టాలు తెచ్చిన వెంటనే రైతన్న ఉద్యమం మిలిటెంట్ ఉద్యమ ఒత్తిడికి తలొగ్గి ప్రధాని నరేంద్ర మోడీ ఆ చట్టాలను ఉపసంహరించుకుని రైతులు లేవ నెత్తిన ముఖ్యమైన డిమాండ్లను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చి తుంగలో తొక్కారన్నారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం గత 10 సంవత్సరాలుగా కార్పొరేట్లకు 19.28 లక్షల కోట్ల రుణాలు మాఫీ చేసి పన్నుల రాయితీతో ప్రోత్సహకాల పేరుతో ప్రజాధనాన్ని కార్పొరేట్ రంగానికి దోచిపెట్టిందన్నారు. వ్యవ సాయం సాగుచేసి అప్పుల వల్ల ఆత్మహత్య చేసుకున్న రైతాం గానికి కనీసం మద్దతు, చట్టం గానీ సంపూర్ణ రుణవిముక్తి చేయడం గురించి ఆలోచించడం లేదన్నారు. కార్మిక హక్కుల కోసం స్వాతంత్రానికి ముందు నుంచి పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్‌లుగా మార్చి కార్మికుల హక్కులను కాలరాసిందన్నారు. నెలకు రూ.26 వేల కనీస వేతనం కూడా ఇవ్వడం లేదన్నారు. తక్షణమే రైతుల పండించిన అన్ని పంటలకు కనీస మద్దతు ధర 2౦ 50 ప్రకారం చట్టం చేయాలని కోరారు.

ఐదుగురు ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు యువ సంఘానికి ఎంపిక

విశాలాంధ్ర-అనంతపురం : ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో ని విద్యార్థులు బి..అభిషేక్ నాయక్, పొట్టేటి యల్లమంద, భవ్య, చెన్నకేశవ రెడ్డి, గీత ఫైనల్ ఇయర్ విద్యార్థులు "ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్"/ యువ సంఘం పేజీ- 5 కార్యక్రమానికి ఎన్నికయ్యారని కాలేజీ ప్రిన్సిపాల్ డా.పి. పద్మశ్రీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ప్రయోగ లోని ఐఐఐటి అలహాబాద్‌లో జరిగే కార్యక్రమంలో పాల్గొనుట జరుగు తోంది. ఈ కార్యక్రమాన్ని స్కూల్ అఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ విజయ వాడ వారు నిర్వహిస్తున్నారు. ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ లో విద్యార్థులు" పర్యటన", "సంప్రదాయాలు", "ప్రగతి" "పరస్పర మానవ సంబంధాలు" పెంచుకొనుట మరియు "సాంకేతికత" లాంటి అంశాలను పెంపొందించు కోవడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. యువ సంఘం వల్ల దేశ వ్యాప్తంగా యువత పరస్పర రాష్ట్రాలతో సంబంధం పెంపొందించు కోవడం ద్వారా భిన్నత్వంలో ఏకత్వం, ఐకమత్యం లక్ష్యంగా భారత కేంద్ర ప్రభుత్వం వారు రూపొందించారు. ఈ ఎక్స్‌పోషర్ టూర్ వల్ల వివిధ రాష్ట్రాల జీవితం సంస్కృతి సాంకేతిక విషయాల పరిజ్ఞానం వల్ల విద్యార్థుల లో విభిన్న కోణాల్ని ఆవిష్కరించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం రెండుసార్లు ఈ అవకాశం కల్పిస్తున్నారు అని కళాశాల ఎన్ఎస్ఎస్‌పిఓ ఎం.విష్ణు ప్రియ పేర్కొన్నారు. ఒకే కళాశాల నుంచి ఐదుగురు విద్యార్థులు ఎంపిక పట్ల రీజినల్ జాయింట్ డైరెక్టర్ డి.నాగలింగారెడ్డి విద్యార్థులను అభినందిం చారు. కళాశాల ఎన్ఎస్ఎస్ పిఓపి. రామకృష్ణ, కె.సుధాకర్, లైబ్రేరియన్ కేశాలు అభినందించారు. విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలని కళాశాల ప్రిన్సిపాల్ డా.పద్మశ్రీ ఆకాంక్షించారు.

అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర-కణేకల్లు: కనేకల్ మండలంలో ఉన్న రచ్చుమర్రి గ్రామంలో ఉన్న ఇసుక రీచును రాయదుర్గం సిఐ, వెంకటరమణ, కనేకల్ ఎస్సై, నాగమధు, పోలీసులు శనివారం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా సీఐ గ్రామస్తులతో మాట్లాడుతూ ఉదయం 6 నుంచి సాయంత్రం 6 వరకు మాత్రమే ఇసుకను తరలించాలని ప్రభుత్వం సంబంధిత పత్రాలు వున్న వారికి మాత్రమే వరుస క్రమంలో వచ్చే వాహనాలకు లోడింగ్ చేయాలని, లోడ్ అయి వెళ్ళే వాహనాలు కూడా టైం నమోదు చేసుకొని వెళ్ళాలని అక్రమంగా ఇసుక తరలించే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని మీడియా ముఖంగా ప్రజలకు తెలియజేస్తున్నాము.అని రాయదుర్గం ఎస్సై వెంకటరమణ తెలిపారు. ఈ ఇసుక రిచ్ కార్యక్రమం లో రాయదుర్గం సిఐ,వెంకటరమణ కనేకల్ పోలీసులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను తనిఖీ చేసిన పిడి

- కూలీలను పెంచండి..

- రూ.300 వేతనం తగ్గకుండా చూడండి

ప్రాజెక్ట్ డైరెక్టర్ సలీం భాష

విశాలాంధ్ర-బెలుగుప్ప : బెలుగుప్ప గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ప్రాజెక్ట్ డైరెక్టర్ సలీం భాష శనివారం తనిఖీ చేశారు, గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీవో, మరియు ఏపీవోతో కలిసి ప్రాజెక్ట్ డైరెక్టర్ పనులను పరిశీలించారు. కూలీలు బాగా పనిచేయాలని కూలీలు సంఖ్య పెరగాలని, వేతనం కూడా 300 తగ్గకుండా పని చేయాలని తెలిపారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం నందు ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు, సమావేశంలో మాట్లాడుతూ కూలీలు పెంచడం మరియు క్యాటిల్ షెడ్ వర్క్స్ ను తొందరగా పూర్తి చేయాలని మరియు కమ్యూనిటీ సోప్ బిట్స్ తొందరగా కంప్లీట్ చేయాలని తెలియజేయడమైనది ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ సలీం భాష మరియు ఏపీ డి శైలజ, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఏపీవో సూర్య ప్రకాష్, మురళీకృష్ణ, తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బి. మల్లికార్జున మరియు ఉపాధ్యక్షుడుపెద్దతిప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

రేపు కలెక్టర్ ఆధ్వర్యంలో గ్రీవెన్స్ డే

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: కలెక్టర్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం కళ్యాణ దుర్గంలో గ్రీవెన్స్ డే నిర్వహిస్తు రెవెన్యూ డివిజనల్ అధికారి శనివారం తెలిపారు. భూ రెవెన్యూ సమస్యలు పరిస్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. కళ్యాణదుర్గం డివిజన్ కేంద్రంలోని ఆర్డీటీ ఏకలాజీ సెంటర్‌లో సోమవారం కలెక్టర్ వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగే గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లా అధికారులందరు హాజరువుతారని ఆర్డీఓ చెప్పారు. కళ్యాణదుర్గం, డివిజన్ పరుధిలోని అన్ని గ్రామాల ప్రజలు ఎలాంటి భూ సమస్యలు ఉన్నా ఇతర ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా వచ్చి కలెక్టర్ దృష్టికి తెచ్చి వాటిని పరిష్కరించుకోవాలని తెలిపారు.